క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎర్నేని బాబు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని లక్ష్మీపురం ఒకటవ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3లక్షల వ్యయంతో శనివారం చేపట్టిన సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మేకపోతుల సత్యనారాయణ, ముస్తాఫా, నిజాం, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, కృష్ణ, బాబు, బీరబాబు, జానీ, వెంకన్న, రఫి ఉన్నారు.

గాయపడిన కాకికి శస్త్ర చికిత్స

కోదాడరూరల్ : ఫ్యాను రెక్కలకు తగిలి రెక్క విరిగిన కాకికి పిన్నింగ్‌తో శస్త్ర చికిత్స చేసి అతికించారు కోదాడ పశువైద్యాధికారి డాక్టర్ పెంటయ్య. వివరాలలోకి వెళితే శనివారం కోదాడ పట్టణంలోని లచ్చిమళ్ల పుల్లయ్య ఇంట్లోకి వచ్చిన కాకి తిరుగుతున్న ఫ్యాను రెక్కలకు తగలడంతో ఓ రెక్క పూర్తిగా విరిగి కిందపడిపోయింది. గమనించిన అతను ఆ కాకిని కోదాడ పశువైద్యశాలకు తీసుకెళ్లగా పరీక్షించిన డాక్టర్ పెంటయ్య స్టెయిన్‌లెస్ స్టీల్ పిన్‌లను రెండు ఎముకలకు తొడిగి రెండుగా విరిగిన రెక్కను అతికించి కుట్లువేశారు. అనంతరం కాకి ఎగిరిపోవడంతో పక్షి ప్రేమికుడు పుల్లయ్య ఆనందం వ్యక్తం చేశాడు. సర్జరీలో సిబ్బంది చంద్రకళ, అఖిల్, సాగర్, రామకృష్ణ భాగస్వాములయ్యారు.

మృతురాలి నేత్రాలు దానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణానికి చెందిన స్వర్ణభారతి ట్రస్ట్‌గౌరవ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు తల్లి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు. కార్యక్రమంలో ఓరుగంటి కిట్టు, నాగుబండి శ్రీనివాసరావు, చారుగండ్ల ప్రవీణ, యాదా సుధాకర్, గుడుగుంట్ల సాయి, ప్రసాద్, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

కుక్కడపు ప్రసాద్ వర్ధంతి

కోదాడ: పేదల పక్షపాతి కుక్కడపు ప్రసాద్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముల్కలపల్లి రాములు కోరారు. శనివారం కోదాడలో కుక్కడపు ప్రసాద్ ఐదవ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ముత్యాలు, వెంకటేశ్వరరావు, నారాయణ, వెంకటేశ్వర్లు, సైదులు, సైదా, నరసింహారావు, జె.బసవయ్య, సూర్యనారాయణ, బ్రహ్మయ్య, రాములు, నళిని, ఉయ్యాల నర్సయ్య, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, రంగారావు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

గరిడేపల్లి : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల నూతన కమిటీని శనివారం గరిడేపల్లిలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడి సుందరి నాగయ్య, కార్యదర్శిగా అందె సత్యనారాయణ, కోశాధికారిగా నరహరిచారి, సహఅధ్యక్షుడిగా ఆర్.సత్యం, ఉపాధ్యక్షులుగా మదన్మోహన్‌రెడ్డి, బి.శేషమ్మ, సంయుక్త కార్యదర్శులుగా పి.చంద్రారెడ్డి, కె.చిన్నప్ప, ప్రచార కార్యదర్శిగా ఐ.చంద్రయ్య ఎన్నికయ్యారు.

విద్యుదాఘాతంతో మల్టీపర్పస్ వర్కర్ మృతి



నర్సింహారావు (ఫైల్)

నడిగూడెం: మండలంలోని రత్నవరం గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్‌వర్కర్‌గా పనిచేస్తున్న మొలుగూరి నర్సింహారావు (38) శనివారం తన పొలం వద్ద విద్యుత్ మోటారు ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. నర్సింహారావుకు భార్య నర్సమ్మ, ఇద్దరు చిన్నారులున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అజయ్‌కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. కోదాడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ, జిల్లా గ్రంథాలయాభివృద్ధి సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఎంపీఓ విజయకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు భౌతికకాయానికి నివాళులర్పించారు.

ధర్మకర్తల నియామకానికి నోటిఫికేషన్ జారీ

హుజూర్‌నగర్ : మండలంలోని లింగగిరిలో గల శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటన వెలువడిన రోజు నుంచి 20 రోజులలోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు.

11గేట్ల ద్వారా నీటి విడుదల

మేళ్లచెరువు : చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టుకు 3,87,101క్యూసెక్కుల వరదనీరు వస్తోంది. దీంతో ప్రాజెక్టు 11గేట్లను నాలుగున్నర మీటర్ల మేర పైకి ఎత్తి నీటిని దిగువకు వదలు తున్నారు. టీజీ జెన్‌కో నాలుగు యూనిట్లు ద్వారా 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గోదాం శిథిలం.. వానొస్తే కష్టం

పెచ్చులూడుతున్న తొగర్రాయి పీఏసీఎస్ ఎరువుల గోదాం

- లోతట్టు ప్రాంతంలో భవనం
- వర్షాకాలంలో వరద, చెమ్మతో ముద్దవుతున్న ఎరువులు
- పొలంలో చల్లేందుకు తప్పని అవస్థలు
- నూతన గోదాం నిర్మించాలని రైతుల వేడుకోలు



తొగర్రాయిలో శిథిలావస్థకు చేరుకున్న పీఏసీఎస్ ఎరువుల గోడౌన్



పగుళ్లు బారిన గోదాం పెకప్పు



గదిలోకి చేరిన వర్షపునీరు

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల పీఏసీఎస్ ఎరువుల గోదాం శిథిలావస్థకు చేరింది. భవనం పైభాగం పెచ్చులూడుతోంది. వర్షాకాలంలో భవనానికి చెమ్మ వస్తుండడంతో ఎరువుల బస్తాలు ముద్దవుతున్నాయి. అంతేకాకుండా లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వరదనీరు గోదాంలోకి వచ్చి ఎరువులు తడుస్తున్నాయి. దీంతో ఎరువులను పంట పొలాల్లో చల్లే సమయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే తొగర్రాయిలో పీఏసీఎస్ కార్యాలయంతో పాటు గోదామును నలభై ఏళ్ల క్రితం నిర్మించారు. కాలక్రమేణా తొగర్రాయి సంఘాన్ని కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం విలీనం చేశారు. ప్రస్తుతం కోదాడలోనే కొనసాగుతోంది. రైతులు అక్కడి నుంచే రుణాలు తీసుకుంటున్నారు. కానీ 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడ పట్టణానికి ఎరువుల కోసం వెళ్లకుండా గ్రామంలోనే గోదాంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నారు.

1984లో గోదాం నిర్మాణం..

తొగర్రాయి గ్రామంలో 1984లో నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గోదాం నిర్మించారు. డీఏపీ, యూరియా, పొటాష్‌తో పాటు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచేలా 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాం కట్టారు. గత కొంత కాలంగా భవనం స్లాబు కురుస్తుండడంతో రెండుసార్లు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అయినా భారీ వర్షాలు కురిసినా, తుఫాన్ వచ్చినా గోదాంలోకి నీరు చేరుతోంది. దీంతో ఎరువుల బస్తాలు తడుస్తున్నాయని రైతులు అంటున్నారు.

లోతట్టులో భవనం..

40 ఏళ్ల క్రితం నిర్మించినప్పుడు ఎరువుల గోదాం భవనం రోడ్డుకు, గ్రామానికి ఎత్తులో ఉండేది. ప్రస్తుతం గ్రామంలోని ఇళ్లు ఎత్తులో కట్టుకోవడం, ఇటీవల నిర్మించిన రోడ్డు కూడా గోదాం కంటే ఎత్తులో ఉండడంతో వర్షపు నీరంతా ఏటు వెళ్లే మార్గం లేక గోదాంలోకి వస్తుందని రైతులు చెబుతున్నారు. దీంతో గోదాంలోని ఎరువుల బస్తాలు తడిసి ఉపయోగం లేకుండా పోతున్నాయని అంటున్నారు. దాదాపుగా రూ.3 లక్షల విలువైన ఎరువుల బస్తాలు తడిసినట్లు తెలిసింది.

నూతన గోదాం నిర్మించాలి



గ్రామంలో సాగుభూమి ఎక్కువగా ఉంది. రైతులం వరితో పాటు పలు రకాల పంటలు సాగుచేస్తున్నాం. గోదాం రోడ్డు కిందకు ఉండడంతో వర్షాకాలంలో వచ్చే వరదకు ఎరువులు తడుస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి నూతన గోదాం నిర్మించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– అమరనాయిని వెంకటేశ్వరరావు, రైతు, తొగర్రాయి

సర్వసభ్య సమావేశంలో చర్చిస్తాం



ఎరువుల గోదాం శిథిలావస్థకు చేరుకున్నది వాస్తవమే. గత ఏడాది, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఎరువులు తడిశాయి. ఈ విషయంపై వచ్చే సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులతో చర్చించి నూతన గోదాం నిర్మించే విధంగా చూస్తాం.

– ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, కోదాడ

భూభారతి అర్జీలు పరిష్కరించాలి

- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

నడిగూడెం : భూభారతి సదస్సుల్లో వచ్చిన రెవెన్యూ అర్జీలను త్వరితగతిన పరిశీలిస్తూ పరిష్కరించాలని కోదాడ ఆర్డీఓ చింత సూర్యనారాయణ ఆదేశించారు. శనివారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. రేషన్ కార్డుల కోసం అర్హులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు రేషన్ కార్డులపై విచారణ జరపాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దారు బూసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఆర్‌ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లేపల్లి వెంకటేశ్వర్లు మృతి బాధాకరం



వెంకటేశ్వర్లు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మల్లయ్య యాదవ్

మునగాల: మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు (55)మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. తాడువాయిలో శనివారం అనారోగ్యంతో మృతిచెందిన వెంకటేశ్వర్లు భౌతిక కాయం వద్ద ఆయన నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోల ఉపేందర్, చిమిర్యాల మాజీ సింగిల్‌విండో చైర్మన్, ముత్తవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనసూర్య కుటుంబానికి పరామర్శ

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బూర శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు సత్యనారాయణ మాతృమూర్తి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గ్రామానికి వెళ్లి అనసూర్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నల్ల భూపాల్‌రెడ్డి, ఉద్దండు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావు, భానుచందర్, సైదులు, లక్ష్మయ్య ఉన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేయాలి



నడిగూడెంలోని జూనియర్ కళాశాలలో నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

నడిగూడెం : సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కోరారు. సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ శనివారం కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీజీజేఏ జిల్లా సంయుక్త కార్యదర్శి జానిపాషా, అధ్యాపకులు శ్రీధర్, మహేష్, ఉపేందర్, తేజశ్రీ, రజిత, వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

సామాజిక సేవ అభినందనీయం



హుజూర్‌నగర్ : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ మోహన్‌బాబు



నేరేడుచర్ల : అన్నదానం చేస్తున్న సేవా సమితి సభ్యులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఎస్‌ఐ మోహన్బాబు అన్నారు. ఆయా క్లబ్‌లు, దాతల సహకారంతో శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన అమావాస్య అన్న వితరణ (అన్నదాన) కార్యక్రమాన్ని ఎస్‌ఐ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్‌ల సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి.ఝాన్సీరాణి వెంకటేశ్వర్లు, టి.ప్రవళిక హరీష్, వి.నాగేశ్వరరావు, వి.ఇందిర వెంకయ్య, బి.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, వి.సతీష్, డి.నాగేశ్వరావు, ఎం.శ్రీమన్నారాయణ, పి.నాని, దయాకర్, చిన నరసింహారావు, పురుషోత్తం, ప్రవీణ్, నరసింహారావు, కళావతి పాల్గొన్నారు

నేరేడుచర్లలో అన్నదానం

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో శనివారం స్థానిక కన్యకాపరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి బాధ్యులు రాచకొండ శ్రీనివాస్‌రావు, కొత్త లక్ష్మణ్, నటరాజ్, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్లు, అశోక్, అంజయ్య, సత్యనారాయణ, కృష్ణమూర్తి, నీలా శ్రీనివాస్, చేరుకు రాము, గుంటూరు శ్రీనివాస్, గోపాలకృష్ణ, వాసు, వెంకటేశ్వర్లు, సైదయ్య, గురునాథం, అనిల్ పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరాలయంలో అన్నదానం

మునగాల: మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో గల శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి ధనమూర్తి కుమారుడు ఉపేందర్ -సంధ్య దంపతుల సహకారంతో అన్నదానం చేసినట్టు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు.

సురవరం సేవలు మరువలేనివి



కోదాడలో నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

కోదాడ: సీపీఐ జాతీయ కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్‌రెడ్డి దేశానికి అందించిన సేవలు మరువలేనివని ఆ పార్టీ నాయకులు కొనియాడారు. సురవరం మృతికి శనివారం కోదాడలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు, పైయిడిమర్రి వెంకటనారాయణ, షేక్ లతీఫ్ పాల్గొన్నారు.

మునగాల: సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి శనివారం మునగాలలో సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు చిల్లంచర్ల ప్రభాకర్, మామిడి చినరామయ్య, రాఘవరెడ్డి, శ్రీను, తండు శ్రీను, బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, కందిబండ సత్యనారాయణ పాల్గొన్నారు.


చిలుకూరు: మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రెమిడాల రాజు, రామిశెట్టి కోటయ్య , సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : సీపీఐ అగ్ర నేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి ఆ పార్టీ నాయకులు హుజూర్‌నగర్‌లోని పలుచోట్ల శనివారం సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రాములు పాల్గొన్నారు.

గరిడేపల్లి : సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి శనివారం మఠంపల్లిలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ, ఏఐటీయూసీ, రైతు సంఘం నాయకులు పోకల వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, త్రిపురం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మేళ్లచెరువు : చింతలపాలెం మండలకేంద్రంలో శనివారం సీపీఐ నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు కార్యక్రమంలో ఉస్తెల నారాయణరెడ్డి, రవి, వీరయ్య, మంగయ్య, అంకయ్య, జియాఉద్దీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం పాట్లు



బూరుగడ్డలో బారులుదీరిన రైతులు

హుజూర్‌నగర్ : మండలంలోని హుజూర్‌నగర్, బూరుగడ్డ, మాచవరం పీఏసీఎస్‌లో యూరియా బస్తాల కోసం శనివారం రైతులు బారులుదీరారు. ఈ నేపథ్యంలో అధికారులు ఒక్కొక్క రైతుకు రెండు కట్టల చొప్పున యూరియా పంపిణీ చేశారు. కొందరు రైతులకు యూరియా బస్తాలు అందక నిరుత్సాహంతో వెనుదిరిగారు. ఈ విషయమై ఆయా పీఏసీఎస్‌ల సీఈఓలు నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మళ్లీ వచ్చే యూరియాను మిగిలిన వారికి అందజేస్తామని తెలిపారు.

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌లో ఇద్దరికి చోటు



యల్లావుల రాములు



ధననుంజయ నాయుడు

హుజూర్‌నగర్, నేరేడుచర్ల: సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా హుజూర్‌నగర్, నేరేడుచర్ల పట్టణాలకు చెందిన సీనియర్ నేతలు యల్లావుల రాములు, దూళిపాల ధనుంజయనాయుడు ఎన్నికయ్యారు. మేడ్చల్ జిల్లా గాజులరామారంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర నాలుగో మహాసభలో వీరిని ఎన్నుకున్నారు. ఇందులో యల్లావుల రాములు రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగం చట్టవిరుద్ధం



హుజూర్‌నగర్ : సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్



నేరేడుచర్ల : సదస్సులో మాట్లాడుతున్న శ్రీధర్

హుజూర్‌నగర్ : మాదకద్రవ్యాల వినియోగం చట్టవిరుద్ధమని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ పేర్కొన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. యువత మత్తుపదార్థాలతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సదస్సులో ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత పశ్య శ్రీనివాసరెడ్డి, ఏజీపీ రేణుకా దేవి, న్యాయవాదులు పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, కీత వెంటేశ్వరరావు, గొట్టె ప్రశాంత్, బి నాగేశ్వరరావు, కుక్కడపు సైదులు, ఎస్‌ఐ మోహన్‌బాబు, న్యాయశాఖ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన శిక్ష

బాల్య వివాహాలు చేసిన వారికి కఠిన శిక్ష తప్పదని హుజూర్‌నగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన అమ్మాయిలు, 21 ఏళ్లు నిండిన అబ్బాయిలు మాత్రమే వివాహానికి అర్హులన్నారు. సదస్సులో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు సైదా హుస్సేన్, రమణారెడ్డి, జుట్టుకొండ సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నివారణకు పోక్సో

బాలికలపై లైంగిక వేధింపుల నివారణకు పోక్సో చట్టం రూపొందించినట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన పేర్కొన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా వారికి యావజ్జీవ కారాగార, ఉరి శిక్ష లాంటివి తప్పవన్నారు. ఈ సదస్సులో హెచ్‌ఎం నర్సిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసలు కావొద్దు

నేరేడుచర్ల : యువత మత్తుకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ ట్రైనర్లు పొలిశెట్టి శ్రీధర్, వీరవల్లి శ్రీలత, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. శనివారం నేరేడుచర్లలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొణతం సీతారామరెడ్డి, హెచ్‌ఎం వెంకటాచారి, పీఈటీ శ్రవణ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీనియర్ జడ్జి సురేష్

కోదాడరూరల్ : వయోవృద్ధులు తమకున్న హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. వయోవృద్ధుల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. వయోవృద్ధుల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ట్రిబ్యునల్, కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సదస్సులో ఒకటవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ఎండి.ఉమదర్, బార్ అసోసియేషన్ నేతలు ఉయ్యాల నర్సయ్య, రామిశెట్టి రామకృష్ణ, రావెళ్ల సీతారామయ్య, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, గడ్డం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నడిగూడెం : మండల కేంద్రంతోపాటు, రామాపురం, రత్నవరం, కరివిరాల, బృందావనపురం, కృష్ణానగర్ గ్రామాల పరిధిలోని ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె.సైదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నడిగూడెం, కరివిరాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో అత్యవసర మరమ్మతులు చేస్తున్నామని, వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

భూనిర్వాసితులకు పరిహారం

మేళ్లచెరువు : మండలంలోని లిఫ్టు పైపులైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు శనివారం నష్టపరిహారం అందించినట్లు తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మండలంలో లిఫ్టు పైపులైన్ నిర్మాణానికి గాను 52 ఎకరాలు భూసేకరణ చేయగా ఎకరానికి రూ.40 లక్షల చొప్పున 343 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమ చేసినట్లు పేర్కొన్నారు.

నాటుకు ముందే కలుపు నివారించుకోవాలి

- వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త పద్మజ



చిలుకూరు : జానకీనగర్ రోడ్డులో వరిపొలాలను పరిశీలిస్తున్న పద్మజ, శాస్త్రవేత్తలు

సాక్షి ఎఫెక్ట్..

చిలుకూరు: నాటుకు ముందే వరిపొలాన్ని రెండుసార్లు దున్నితే కలుపు నివారించవచ్చని హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త పద్మజ అన్నారు. శుక్రవారం సాక్షి దినపత్రిలో 'వరిలో కొత్త రకం కలుపు మొక్కలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించారు. దీంతో శనివారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఆమె చిలుకూరు మండలం దూదియాతండా, జానకీనగర్ గ్రామాల్లోని వరిపొలాలను పరిశీలించారు. వరి పొల్లాలో కలుపు మందు పిచికారీ చేసేటప్పుడు కొద్దిపాటి నీళ్లు ఉంచాలన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు అంజయ్య, కిరణ్, ఏఓ శ్రీధర్, ఏఈఓలు శిరీష, త్రివేణి, రైతులు భట్టు శివాజీనాయక్, అచ్చయ్య, ప్రభాకర్‌రెడ్డి, మట్టారెడ్డి పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

గరిడేపల్లి: కలుపు మందు వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి అని వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ బి.పద్మజ, టి.అంజయ్య అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే, అఖిల భారత సమన్వయ కలుపు యాజమాన్య విభాగం సంయుక్తంగా వరిలో కలుపు యాజమాన్యాలపై కేవీకేలో నిర్వహించిన శిక్షణలో మాట్లాడారు. చీడపీడల సమస్య, నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, నరేష్, ఆదర్శ్, మాధురి, అక్షిత్, రైతులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు తరలిరావాలి

మునగాల: స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఈనెల 25న హైదరాబాద్‌లోని ఇందిరపార్కు వద్ద చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షకు తరలివచ్చి జయప్రదం చేయాలని బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ కోరారు. మునగాలలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అమరగాని వంశీ, మండవ వీరబాబు, రేసు సైదులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, మంగళ నీరాజన మంత్రపుష్పం గావించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, పూజారులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.